


ఆ ఉదయం–

విధి వెక్కిరించినట్లు... దేవతలు శపించినట్లు ...ఏది జరగకూడదో, సరిగ్గా అదే జరిగింది! హత్య చేస్తూ–ఎర్ర చేతిలో కత్తితో హంతకుడు దొరికిపోయినట్లు–వీళ్ళిద్దరూ ఒకరికొకరు పట్టుబడి పోయారు, దొరికిపోయారు.

ఆ చిన్న–పేద యింట్లో– ఒకరికొకరు తప్పించుకుంటూ దొంగాటలూ దోబూచులా ఆడుకుందుకు చాలా అవకాశాలున్నాయని కాదుకానీ, ఆ తండ్రీ కొడుకులు...విచిత్రంగా... నమ్మశక్యం గాకుండా...చాలాకాలంనుంచే...ఏళ్లతరబడే... ఒకరికంట ఒకరు పడకుండానే నెగ్గుకొస్తున్నారు, యివాళ్టి వరకూ... యీ ఉదయం వరకూ ఇప్పుడు మాత్రం ఒక్కసారి ఆటకట్టయినట్లు వీళ్లిద్దరూ ఒకరి కొకరు ఎదురుపడిపోయారు

రవి తల వంచుకున్నాడు తండ్రి ఎదురుపడగానే, అనంత రామయ్యా అంతేచేసేవాడు కానీ పెద్దరికం అడ్డువచ్చినట్లుంది. రవి కంట పడగానే ఒక్కక్షణం కంగారుపడి అతలోనే సర్దుకుని ఓ నిముషం ఏంచేయాలో తోచనట్లు నిశ్చేష్టుడై మిగిలి–అప్పుడు... అడుగు ముందుకు వేసి వొణుకుతున్న చేతితో కొడుకు తల నిమురుతూ "వర్రాలేదు బాబూ... బాధపడకు ఇప్పుడేమయిందని?" అన్నారు ధైర్యం చెబుతున్నట్లు

ధైర్యం చెబుతున్న ఆ పెద్దమనిషి కంఠం నిండా గద్గదికతో

కన్నులనిండా ఆర్ద్రతే!

నీటిమబ్బుకి చల్లగాలిలా సోకిందో ఏమో? నిరాశాపూరిత హృదయానికా సాంత్వన. ఏటికి పోటొచ్చినట్లు రవి కళ్ళల్లోకి కన్నీళ్ళు, గుండెల్లోకి దుఃఖమూ ఒక్కసారి వొచ్చిపడిపోయాయి

ఎంత ప్రయత్నించినా ఆగలేదవి ఔను. ఆ తండ్రీ కొడుకుల మధ్య యీ మాత్రం మాటలయినా యీ మధ్యకాలంలో ఎప్పుడు జరిగాయని?

రవి తలఎత్తి చూశాడు. అదే క్షణంలో ఆయనాను.

ఇద్దరిమధ్యా కాలం స్థంభించింది– ఓ క్షణం పాటు ఓ క్షణంలో ఎంత జరగడానికి అవకాశం లేదు? జీవితాలని మార్చేసే నిర్ణయాలు సాధారణంగా క్షణాలలోనే జరుగుతాయి.

"వొద్దు బాబూ...వొద్దు...నీ కళ్ళల్లోకన్నీరు వొద్దు తప్పు..." వొణుకుతున్న చేతులతో రవిని దగ్గరగా తీసుకుని– హృదయానికి హత్తుకుంటూ– "నీ కళ్ళల్లో కన్నీరు నేను చూడలేను కన్నా! నీ చిన్నప్పుడు మీ అమ్మ ఏమని జోల పాడేదో తెలుసా?

"నీ కనులా నీలాలూ నే చూడలేనే...నవ్వాలీ నవ్వాలీ నా బంగారూ నవ్వాలీ" అని పాడుతూంటే నువ్వెంత విందుగా నవ్వేవాడివనీ!

బ్రతిమాలినా రానని మొరాయిస్తున్న చిరునవ్వు, వొద్దన్నా విరుచుకుపడుతున్న దుఃఖం, ఐనా–ఎలాగో శతవిధాల ప్రయత్నించి బలవంతంగా పెదవులమీదకి చిరునవ్వు తెచ్చుకున్నాడు రవి. ఏడవలేక వెర్రినవ్వు డు.

పైపంచతో కొడుకు కళ్లు అద్ది–"ఏదీ ఒక్కసారి...అలాగ...అప్పటిలాగ...హాయిగా నవ్వవూ?" అని–ఆ పంచతోనే తన కళ్ళు తుడుచుకున్నారు.

"నా...న్నా!"

ఆ పిలుపుకి...హృదయం తొణికినట్లు ఐంకొంచెం తడబడుతూ–కొడుకుని మరింత తన గుండెలలోనికి తీసుకుంటూ– "కళ్ళు–కన్నీరు పెట్టడానికి కాదు కన్నా! హాయిగా నవ్వడానికి విచారం దేనికీ నీకు?...ఒక్కసారి నవ్వు. నవ్వవూ?...నా బాబువికా...బంగారు తండ్రివికా...నా బుజ్జివికా...నవ్వవూ?" అన్నారు. ఆ గొంతులో ఎంత దైన్యం! వేడికోలు... లాలింపు...ప్రార్థన!

రవికి నవ్వు రాలేదు ఏడుపొచ్చింది అతను సిగ్గుపడ్డాడు, తెల్లబోయాడు. "నా...న్నా..."

"వాకు వేళయిపోతూంది తండ్రీ నీ నవ్వు చూసి కాని అడుగు ముందుకి పడదు బాబూ... నవ్వవూ? ఒక్కసారి..." ప్రాధేయతతో వొణుకుతున్న వృద్ధ కంఠం

బ్రతిమాలినా రానని మొరాయిస్తున్న చిరునవ్వు, వొద్దన్నా విరుచుకు పడుతున్న దుఃఖం. ఐనా–ఎలాగో–శతవిధాల ప్రయత్నించి–బలవంతంగా–పెదవుల మీదకి చిరునవ్వు తెచ్చుకున్నాడు రవి ఏడవలేక నవ్విన వెర్రినవ్వు ఐతేనే? దానికే అపరిమితానంద భరితులై పోయారు అల్పసంతోషి అయిన అనంత రామయ్యగారు జీవితధ్యేయం నెరవేరినంత పొంగిపోయారు ఔను కాకిపిల్ల నవ్వు కాకికి మల్లెపువ్వు మరి

మళ్ళీ పైపంచతో కళ్ళుతుడుచుకుని– "వేళయిపోయింది నేను వెళ్తాను బాబూ" అన్నారాయన కొడుకు తల నిమిరి కదులుతూ

"వెళ్ళొస్తానానండీ" లోపలినుంచి అన్నపూర్ణ ప్రేమగా మందలించింది. ఆయన వెర్రి నవ్వొకటి నవ్వారు వేదాంతిలా. సరిగ్గా ఆ సమయంలో– మరచిపోయినదేదో చిట్టచివరి క్షణంలో గుర్తు వొచ్చినట్లు ఉలిక్కిపడి–వొణికి–నోరు తెరవబోయాడు రవి కాని అతని ప్రయత్నాన్ని సాగనివ్వకుండా–గుండె గొంతుకలోకి వొచ్చి–అడ్డంపడింది

నీరసంగా అడుగులు వేస్తూ–నడవలేక నడవలేక నడిచి వెళ్తున్న తండ్రిని చూస్తూంటే రవికి ఒక్కసారి గుండెల్లో వేయి గునపాలు గుచ్చినట్లే అయింది. సిగ్గుతోనూ నిస్సహాయతతోనూ అతను చితికిపోయాడు స్వేచ్ఛ లభించేసరికి కన్నీరు [illegible] తెచ్చుకుం[illegible]. అతను నిలువునా వొణికి [illegible]తున్నాడు అతని హృదయంలో–మంచు కాగ

దానికీ మనసు విరగడానికీ మూల కారణమయ్యే సంఘర్షణ అతని కన్నులనుండి అశ్రు పర్వమే కురుస్తోంది. అడగాలని అడగలేక పోయినది యిప్పుడతన్ని మరీ దహిస్తోంది

జరిగినది-చిన్న విషయంకాదు-కనీసంతనకి

ఈ చిన్న సంసారం నది అనుకుంటే–

ఆ వొడ్డు నాన్న. ఈ వొడ్డు తను ప్రవాహం అమ్మ. ఇవాళ...యిప్పుడు.. పొరపాటున... ప్రవాహాన్ని ధిగమించి-వొడ్డు రెండూ ఎదురెదురయి పోయాయి తూర్పు పడమరలు ఏకమైతే రాలోయేం ప్రళయం ఇప్పుడు...యీ ఇంట్లో విలయమే వొస్తూందేమో జరిగిన చిన్న సంఘటన కెటువంటి తీవ్ర పరిణామాలు సంభవిస్తాయో !

* * *

ఒక చేతితో కన్నీరు తుడుచుకుంటూ...మరో చేతితో కాగితమూ కలమూ అందుకుని-ఉద్రేకంగా వ్రాస్తున్నాడు రవి.


"నాన్నా !"

నన్ను క్షమించు. ఉదయం నన్ను నవ్వమని నువ్వెంతో ప్రాధేయపడినా మనస్ఫూర్తిగా నవ్వలేకపోయాను. ఏడవలేక నవ్వానేకాని హాయిగా గుండెనిండా నవ్వలేకపోయాను. పువ్వు-సహజంగా వికసించాలేకాని బలవంతంగా విడగలదా? నవ్వూ అంతేకదా? నేనెలా నవ్వగలను?

నాన్నా! నీకిదంతా తెలియదనికాదు. నేను చెప్పాలని, చెప్పుకోవాలని నా బాధవినడానికి నన్నర్థంచేసుకోడానికి నాకు నువ్వుకాక యింకెవరున్నారు?

కాపీలుకొట్టి కాక కష్టపడి చదివితెచ్చుకున్న ఫస్ట్‌క్లాస్ డిగ్రీ! శ్రమపడి సాధించిన టైపు. షార్టుహాండ్‌ల అర్హతలు. నన్ను చేరి అవమానంపాలూ వ్యర్థమూ అయిపోయాయి. ఉద్యోగపు వ్రాత పరీక్షలూ ఇంటర్వ్యూలూ ఎంత బాగాచేసినా కొరగాకుండాపోయాయి. వయసు మీరిపోయింది. ఉద్యోగం మాత్రంరాలేదు. నా అమాయకత్వంకానీ నాకుద్యోగం ఎలా వొస్తుంది?

ఈ వ్యవస్థ సర్వమూ దోపిడీమయం. కుష్టు ముష్టివాడి దగ్గర నుంచి కూడా నిస్సిగ్గుగా లంచం పిండుకునే ఎర్రటోపీలమయం. ఎర్రగా కనిపించకుండానే ఎన్నెన్నో దారుణాలుచేసే టోపీలతో దేశం క్రిక్కిరిసిపోతూంది. ఈదేశం మంచివాళ్ళకి మంచితనానికీ బలిపీఠం అయిపోయింది. నిరుద్యోగ సమస్యని నిర్మూలించేస్తాం అని ఎలక్షన్ కబుర్లుచెప్పే రాజకీయ అబద్ధాలకోరులు... పెద్ద కబుర్లుచెప్పే ప్రభుత్వం ఎగుమతి సుంకాలా దిగుమతి పన్నులా తగ్గిస్తుంది బడ్జెట్లలో... కాని...



"అస్వతంత్ర, పరాధీన...నిరాధార...నిర్భాగ్య నిరుద్యోగుల నుంచి దరఖాస్తుఫారాలకి రిజిస్ట్రేషన్‌కి అంటూ రుసుములు పిండుకుంటుంది! నిరుద్యోగ దామోదరులను దగాచేసి దోచుకునే దళారీలకు ప్రభుత్వమే చల్లని నీడ!

ఎందుకులే... ఈ కుహనా ప్రజాస్వామ్యంలో పేదవాడి కోపం పెదవికీ పరువుకీచేటు. నాన్నా! నావల్ల మీకు పైసా ప్రయోజనం ఉండకపోగా ఉద్యోగ దరఖాస్తులు... రిజిస్ట్రేషన్లు... పోస్టల్ ఛార్జీలు ప్రయాణాలు అంటూ నేను ఉద్యోగావకాశాల ఎండమావుల వెంట చీటికిమాటికి పరుగెత్తేందుకు డబ్బుకోసం మిమ్మల్ని పీడించడం నా చదువుకేకదూ నాన్నా నువ్వు అప్పుల పాలయ్యావు... ఆస్తి ఖర్చుచేశావు? చదువుకోసం పెట్టిన పెట్టుబడి చాలదన్నట్టు– యీ ఉద్యోగ ప్రయత్న ఖర్చుల వడ్డీల వాడ్డింపులు మీకు! ఏం చేసేదినాన్నా! ఉద్యోగం వస్తుందన్న నమ్మకం ఉండదు...కాని ఈలాటరీ తగులుతుందేమో అని ఎక్కడో మనసు పీకుతుంది. ఆశ, పదే పదే మీ మీద పడి దోచుకోడానికి సిగ్గుతో వొళ్ళు చచ్చిపోతుంది. పగవాడికి కూడా వొద్దటువంటి శిక్ష కాని...ఏదో బలహీనత...ఆశ పునరపి జననం పునరపి మరణం...ఉద్యోగ ప్రయత్నాలు.

ఉద్యోగ ప్రయత్నంలోనే గడిచిపోయింది నాన్నా నా కాలమంతా. ఓర్పు-గాడిదల లక్షణమట. చేయని నేరానికనుభవించిన శిక్ష-ఇంకచాలు. నా సహనం చచ్చిపోయింది

కంచం ముందు కూర్చుంటే కన్నీళ్లు వస్తాయి అన్నం తినడానికి అభిమానం వేస్తుంది. తప్పు చేస్తున్నట్లు.. ఔను...తప్పే కాదూ? న్యాయంగా ఈ వయసులో నేను సంపాదించి మిమ్మల్ని పోషించాలి. కాని నేను చేస్తున్నదేమిటి? అక్రమంగా, అధర్మంగా నేనే మీ కష్టార్జితాన్ని కబళిస్తున్నాను. కంచంలో అన్నం-రక్తపు కూటిలా కనిపిస్తుంటే ఇంకేం తినగలను ఇష్టంగా? ఆడపిల్లనేనా అయ్యాను కానే అని విచారిస్తాను. అమ్మకి ఇంట్లో ఆపని ఈపని చేసయినా కొంత రుణం తీర్చుకున్నట్లు తృప్తిపడే వాడిని. మగవాణ్ణి కావడం వల్ల అమ్మ నన్ను పని చెయ్యనియ్యేదు. అదీ బాధే నాన్నా! నన్ను నిరాశావాదిగా భావించకు నాలో ఆశలు లేవనుకోకు

ఓ కలలో తెగించి రిక్షా తొక్కానో రోజు. వంద రూపాయలొచ్చాయి సాయంత్రానికి. తెచ్చి నీకివ్వబోతే ఏడిచావు నన్ను పట్టుకుని నేను రిక్షా తొక్కడం నిషిద్ధమంటదని అర్థమై–మానేశానప్పటినుంచీ. ఇంకో మంచి కల వొచ్చేది. ఉద్యోగం-పెద్దదేమీ కాదు – చిన్నదే. వస్తుంది. ఎంత ఆనందం, ఎంత హాయి! అమ్మా నాన్నలకి భారం కాకుండా నా కాళ్ళమీద నేనే నిలబడుతున్నాను. అచ్చంగా మగాడిలా వాళ్ళని నేను పోషిస్తున్నాను. స్వార్జితం కావడం వల్ల కాబోలు. కంచంలో అన్నం మల్లెపూవుల్లా. కష్టార్జితం అయినందున కాబోలు, అమృతంలా మహారుచిగా ఉందా భోజనం. నేను నిస్సంకోచంగా, స్వేచ్ఛగా సరదాగా భోంచేస్తున్నాను. నాకు పెళ్ళయింది. [కలలో కూడా వయసు వ్యవస్థని గమనించదు నిరుద్యోగికయినా యవ్వనపు బాధలూ ప్రేమ కలలూ తప్పవు]. నా భార్య నన్ను ప్రేమిస్తూ మీకూ అమ్మకీ సేవలు చేస్తోంది. ఆ చిన్న ఇల్లు చిన్న స్వర్గమే అందరూ ఆనందంగా నవ్వుకుంటూ...హాయిగా...సుఖంగా...ఆ కలకొన్నాళ్ళు వొచ్చి- నిజం కాలేదని తెలిసేసుకుంది కాబోలు-కరిగిపోయి మరి రావడం మానేసింది. కలల కాధారం వాస్తవమే కాబోలు!

నిజం చెబుతున్నాను నాన్నా! నేను బాధపడుతున్నది మీ మీద ఆధారపడుతున్నందుకు కాదు. అమ్మా నువ్వూ నా అప్రయోజకత్వాన్నీ, నిరుద్యోగాన్నీ నిందించకుండా, పల్లెత్తుమాటనకుండా అభిమానంగా...దయగా...ప్రేమగా...ముద్దుగా చూస్తూ వొచ్చారిన్నాళ్ళూ విసుక్కోకుండా. నేనెంత అదృష్టవంతుణ్ణని! మీఅబ్బాయిని కావడం నిజంగా నా పూర్వజన్మ పుణ్యమే!

నాన్నా! నన్ను భయపెట్టేది, తినేసేది, పిచ్చివాణ్ణి చేసేదీ ఒకటుంది. అది సత్యంతో కూడిన ఊహ. సినిమారీలులా అది పదే పదే నా మెదడులో తిరుగుతూ నన్ను చిత్రహింస చేస్తుంది. నీకూ ఆ సినిమా రీలు చూపించడం నా కర్తవ్యం. చూడు నాన్నా చూడు. నీడలు... నిజాలు...నీడలలో నిజాలు. నిజాలలో నీడలు. సినిమా మొదలు.

ఆర్ట్ ఫిలిమ్...అవార్డ్ ఫిలిమ్ అని సూచన కాబోలు వంకరటింకరఅక్షరాలు "వ్య...వ...స్థ" ప్రేమ్ మధ్య గడియారం లేదు. కాని...గడియారమే గంటలు కొడుతున్నట్లు...ఏడుగంటలు అది ఉదయమని సింబలైజ్ చేస్తూ పాల సైకిళ్లూ పేపరు సైకిళ్లూ. ఈ సినిమాలో నేనూ నువ్వే

## రెండోసారి



ఓసారి బెర్నార్డ్‌షా చర్చిల్ కి ఉత్తరం రాశాడు.


"నా కొత్త నాటకం ఈ రోజు ప్రదర్శిస్తున్నారు మీకు రెండుటిక్కెట్లు పంపిస్తున్నాను ఒకటి మీకు. రెండోది మీ స్నేహితుడికి. మీకు స్నేహితుడంటూ ఒకడుంటే."

చర్చిల్ సమాధానం రాస్తూ "మీ నాటకం మొదటి ప్రదర్శనకు రాలేకపోతున్నాను. రెండో ప్రదర్శనకు రెండు టిక్కెట్లు పంపండి. అసలు మీ నాటకం రెండోసారి ప్రదర్శింపబడితే..." అన్నాడు.

-కె. సత్యనారాయణ (మొలగవల్లి)

కిక్కు

-ఎస్. రవిశంకర్





## అరకోడి

అనందరావు మిలిట్రీ హోటల్ కెళ్ళాడు అరకోడికి ఆర్డరిచ్చాడు.

అరగంటయినా ఇంకా తేలేదు సర్వర్.

విసుగెత్తి అడిగాడు. "ఏమయ్యా! నే ఆర్డరిచ్చిన అరకోడి ఇంకా ఎంత సేపట్లో వస్తుంది?"

"మరొకరు మిగతా అరకోడి ఆర్డరిచ్చే వరకూ ఆగాల్సిందే!" అన్నాడు సర్వర్.

-కె. ప్రసాద్ (గుంటూరు)

ప్రధానపాత్రలం తెరమీద నేను బద్ధకంగా నిరాసక్తంగా ఎదురుకొచ్చిన రోజు అనుకుంటూ నిర్లిప్తంగా లేచి-నిరుత్సాహంగా. ముఖం కడుక్కుని వచ్చాను. అమ్మ పెద్ద సిల్వరు గ్లాసు నిండా కాఫీ తెచ్చి అందించింది. మంచం మీద కూర్చునే తాగుతూ "ఇవ్వాళేం చెయ్యాలి? ఏ రోడ్లు తిరగాలి?" మనసులోని మాటలను పైకి గొణుగుతున్నాను. నా ముఖంలో విసుగు... చిరాకు మందకొడితనం... ఫ్రేమ్‌లోకి ఆ చివర నుంచి నువ్వొస్తున్నావు. నేను దూరం పోతున్నాను జారిపోతున్నాను. నువ్వు దగ్గరగా... ఫ్రేమ్ మధ్యకి నీ వయసు అరవై పైన. ప్రభుత్వం నీకు ఎప్పుడో విశ్రాంతినిచ్చేసింది గాని జీవన సమరం నీకు విశ్రాంతి ననుగ్రహించినట్లు లేదు నెలకి రెండువందల పాతిక జీతంకోసం... దానితో ఇల్లు గడపడం కోసం నువ్వింకా పని చేస్తూనే ఉన్నావు అది కూడా ఉన్న ఊరు అనకాపల్లిలో కాదు ఇరవయి మైళ్ళ దూరాన వున్న విశాఖ పట్నంలో

వృద్ధాప్య భారం—నీ మడతలు పండిన శరీరంలో, వొంగిన నీ నడుములో, నీ ప్రతి కదలికలో. జీవన భారం—నీ ముఖంలో, కళ్ళల్లో గడియారం ఏదో గంట కొట్టడం నీరసంగా పూర్తి చేసేసరికి—నాన్నా! నువ్వు కదిలావు. ఇల్లు వొదిలావు. నడుస్తున్నావు భారంగా. అలసటగా ఆరు ఫర్లాంగులు... స్టేషను... రైలు... మెల్లగా... బాధగా. ఎక్కలేక ఎక్కలేక రైలెక్కావు ఈ దేశ వ్యవస్థలాగానే ఈ దేశపు రైళ్ళలోనూ సామాన్యుడికి చోటుండదు. నిలుచున్నావు నుదుటికి పట్టిన చెమటను పై పంచతో తుడుచుకుంటూ రైలు పరుగెడుతూంది. ఇరవై మైళ్ళు నిస్సత్తువగా ఉచునే ప్రయాణం చేశావు వాల్తేరు స్టేషన్... రైలాగింది. వొణుకుతున్న పాదాలు... ంగి ఓవర్ బ్రిడ్జి ఎక్కి అలసటగా... నడక ఎంత ఎండ అప్పుడే! మనది ఉష్ణదేశం మనవి కష్ట జీవితాలు. సిటీబస్ సిద్ధంగానే ఉంది స్టేషన్ బయట. నువ్వెక్కవు ఎక్కలేవు నీ బడ్జెట్‌కి సిటీబస్ అందదు. నడక... కాలినడక. ఎండ కాల్చేస్తూంది. వ్యవస్థలా వేపుకు తింటూంది ఎండ సామాన్యులని. మెయిలుకి పైన నడక

అప్పుడు—మిట్ట. ఆ మిట్టమీద పాఠశాల. అక్కడికి చేరాలి సకాలంలో. బలహీనపు పాదాలు వెయ్యలేక వేస్తున్నాయి ఒక్కొక్క అడుగూ ఎగుడు... ముసలి గుండె ఆయాసంతో రొప్పుతూంది. శరీరం చెమటలు కారిపోతూంది ఎండకి

కాళ్ళు పీకులు పెడుతున్నాయి విపరీతంగా నడుము మరీ వొంగిపోతూంది. అయినా కదులుతున్నావు—ముందుకి పైకి నిన్ను తోస్తున్నది వ్యవస్థ. జీవన భారం... ఎలాగో పైకెక్కావు అలసిపోయి... ఆయాసపడుతూ నీ గుండె అంత శ్రమకి ఆగిపోకుండా ఎలాగ ఉందో? పాఠాలు... పాఠాలు... నల భయ్యేళ్ళ నుంచీ అవే పాఠాలు... మళ్ళీ మళ్ళీ... మళ్ళీ మళ్ళీ... అయినా విసుక్కోవు! విరామముండని పని... జాలిలేని వ్యవస్థ... నీకిచ్చే ప్రతి పైసాకీ పదిరెట్లు నిన్ను పీల్చి, పిప్పిచేసి, నీలో మిగిలిన కొంచెం రక్తాన్ని పిండుకునే దారుణమయిన వ్యవస్థ. ఎంత దుర్భరం! ఎంత దుస్సహం!!

ఐదు... హడావిడి. అరగంటలో స్టేషన్‌కి చేరకపోతే రైలు వెళ్ళిపోతుంది అది దాటితే మళ్ళీ అర్ధరాత్రికే

పనిచేసి చేసి అలసి-మళ్ళీ ఆరాటం, ఆతృత. కాలమూ వేగమూ తరుముతూండే. నడక... తూలుతూ... సోలుతూ... రొప్పుతూ, ఎలాగో. స్టేషను. రైలు. నిలువు కాళ్ళు. తోటకూర కాడ వడిలినట్లు. కమ్మీ పట్టుకుని వేలాడుతూ. జనం మధ్య, గోలమధ్య, యిరవై మైళ్ళు మళ్ళీ.

అనకాపల్లి స్టేషను... చీకటి పడుతూ. ఆరు ఫర్లాంగుల నడక కాళ్ళీడ్చుకుంటూ. నడవలేక... నడవలేక, నడవలేక, నడవలేక. ఇల్లు. ఎట్టకేలకు అమ్మయ్య. నిట్టూర్పు. వరండా. వాలుకుర్చీలో, సొమ్మసిల్లిపోయినట్లు. ఓపిక పూర్తిగా నశించి... కుప్పగా కూలి, గాజు బిళ్ళల్లాంటి కళ్ళు నిస్త్రాణగా మూసుకుని ఉండగా...


ఫ్రేమ్‌లోకి నేను- యీ ప్రక్కకి. అటు నువ్వు, యిటు నేను అటు- అరవై దాటిన వార్ధక్యం ఇటు ముప్పయ్‌రాని యౌవనం అటు అలసిపోయిన కట్టె ఇటు తిమ్మిరెక్కి మిడిసిపడే దేహం. అటు- దీనంగా వృద్ధాప్యం, ఇటు విరిగి పడే యౌవనం అటు-వృద్ధుడు, యిటు-యువకుడు, అటు నువ్వు, యిటు నేను.

ఫ్రేమ్‌లోకి ... కాంట్రాస్టింగ్‌గా. జక్స్టాపోజింగ్‌గా. నెమ్మదీ ప్రశాంతతా కావాలనుకున్న నీకు అందుకోలేనంత వేగమైన కాలం! వేగం కోరుకునే నాకు-చిరాకు తెప్పించేంత మెల్లగా నడిచే కాలం! నాన్నా! ఏమిటీ ఐరనీ? చూడు చూడు...

వొంగిపోయిన నీ భుజాలు, పుల్లల్లాంటి చేతులు

సారీ

—ఎస్. రవిశంకర్



ఐనా వాటినింకా వొంచుతూ- విరుస్తూ-వాటిమీద ఎంత జీవన భారమో ! తాపత్రయమో ! సంసార భారం, ఆర్థిక బాధ్యత, ఎన్నెన్ని... ఎంతెంత బరువులో !

నన్ను చూడు నా పొంగిన కండలు చూడు. పొగరెక్కిన భుజాలు చూడు. బలమయినచేతులు, దారుఢ్యమయిన భుజాలు, వయసు పొగరు. ఎంత భారాన్నయినా మోయాలని తహతహ. కొండల్ని బండల్నీ పిండి చెయ్యాలనే ఉత్సాహం. కానీ... నేను మోద్దామన్నా అసలు భారమేలేదు! చేద్దామన్నా పనేలేదు !! ఏమిటీ అక్రమం ?

బరువు మోయలేక వొంగిపోతున్న నీ భుజాలు

బరువులేక, పొగరుగా పొంగుతున్న నా భుజాలు,

నేను చూడలేకపోతున్నాను నాన్నా. భరించలేకపోతున్నాను. నా కేడుపొచ్చేస్తూంది. దుఃఖమొచ్చేస్తూంది.

విశ్రాంతిలేని పని-నీకు శిక్ష.

పనిలేని విశ్రాంతి నాకు శిక్ష ఇద్దరమూ భరించలేని బాధపడుతున్నావారమే ఇలా వొద్దు నాన్నా. యిది న్యాయం కాదు ధర్మం కాదు వివేకం అసలేకాదు నీ భుజాలమీద భారాన్ని నా భుజాలమీద కెత్తుకుంటాను నాన్నా. ఇవ్వు నాన్నా అరె! అదేమిటి ? నీ భారాన్ని నేను తీసుకుందుకు, అడ్డుపడుతున్నదే ఏదో అదృశ్య శక్తి !

ఏమిటది ? వ్యవస్థా ? అది నన్నే చిత్తుచేస్తుందే నిన్నూ చిత్తుచేస్తూంటే, ఇద్దరిని... తన యినుప హస్తాలతో. అయ్యో. మనం యింత బలహీనులమా దానిముందు ! ఇదే...ది ఎండ్ !

నాన్నా ! ప్రతిరోజూ నన్ను కలవర పెడుతూ కాల్చుకుతినేసేది యీసినిమా సన్నివేశమే నాన్నా. అందుకే ఎక్కుతిరబడి నిన్ను ఇంట్లోనే తప్పించుకుని తిరగడం ముఖం చూడలేకపోవడం. మెదడులోంచి మాయంకాని హృదయంలో వెలిసిపోని... యీ హృదయ విదారక, విషాదభరిత, దుర్భర, దుస్సహ, భయంకర సన్నివేశంలోని మరో విచిత్రమేమిటంటే-దాన్ని మళ్లీ మళ్లీ తలుచుకుని... ఏడిచేలా తనపట్ల నన్ను అపరిమితంగా ఆకర్షించుకోడం

(నాతోపాటు నిన్నూ ఏడిపించేనా...? క్షమించు నాన్నా).

నాన్నా ! ఈ జీవితంలో నా కుద్యోగం రావడమనే శుభం యీ యింట జరగదు నన్ను ప్రయోజకుడిగా చూసుకుని అమ్మా నువ్వూ సంతృప్తిగా సంతోషంగా గర్వంగా నవ్వలేరు. నా రాతా గీతా స్పష్టంగా తెలిసిపోయాయి, తెలిపోయాయి. ఇంకా నేను మిగిలితే మీ కళ్ళల్లో విచారాన్నీ, విషాదాన్నీ, దిగులుని, బాధని దైన్యాన్ని, దుఃఖాన్ని చూడడానికే మిగిలి ఉండాలి మనసున్న మనుషులకి-తాము బాధపడడం కంటే ఎదుటివారి బాధని చూడవలసి రావడమే ఎక్కువ బాధాకరం. అది-అతిదుర్భరం

ఈ ఉదయం- మన నాటకంమీద తెరపడి... మనం ఎదురు పడిపోయి-నువ్వు నన్ను నవ్వమని అడిగి నవ్వించుకున్నావే- అప్పుడు... నాకూ ఉద్రేకం కలిగింది. చివరి కోరిక తీర్చుకోవాలనిపించింది. నాన్నా...తల్లి తండ్రులకి పిల్లల చిరునవ్వు చూడాలని ఎంత తపన ఉంటుందో- పిల్లలకీ-తమ తల్లి తండ్రులు తమని చూసి గర్వంగా నవ్వితే చూసి ధన్యులు కావాలని అంత తపన ఉంటుంది. కానీ... ఆ క్షణాలలో... ఏ దురదృష్టం శపించిందో నన్ను. "నాన్నా ! నా కోసం ఒక్కసారి నవ్వవూ ? కనీసం నటించవూ ?" అని అడగలేకపోయాను.

నాన్నా ! మీ భారాన్నెలాగా పంచుకోలేని నేను-కనీసం మీకు భారమయినా తగ్గించడమే మేలనే ధృఢ నిశ్చయానికి వొచ్చాను ఉదయమే. అంతకంటె ఏం చేయగలను ? నిరుద్యోగిని ? నా శవాన్ని మట్టి కలిపేందుకు కట్టెలు ఖర్చు చేయకండి. నా కోసం మీ కన్నీరూ వృధా చేయకండి నన్ను జీవచ్ఛవంగా చేసి వొదిలిన వ్యవస్థే నా శవాన్ని తగలేస్తుంది, నా జీవితాన్ని మల్లె. మీ ఆర్థిక యిబ్బందులు నాకు తెలుసు. వీలయితే నా శవాన్ని చూసి ఓ చిరునవ్వు నవ్వండి-నా ఆత్మశాంతి కోసం.

నాన్నా... నిరుద్యోగి కొడుకుని కూడా ఎంతో ప్రేమగా అభిమానంగా... వాత్సల్యంగా నామనసు కొంచెమూ నొప్పించకుండా చూసుకుంటూ వొచ్చిన నీకూ అమ్మకీ ఎన్నికోట్ల కృతజ్ఞతలూ, ఎన్ని లక్షల నమస్కారాలూ తెలుపుకుంటే మీ రుణం కొంతయినా తీరుతుంది ? నాన్నా !... నేను శాశ్వతంగా వెళ్ళిపోతున్న యీ సమయంలో ఒక్కసారి నిండుగా... మనస్ఫూర్తిగా... నవ్వవూ ?

శలవ్... మీ రవి

ఓ తరం ముగిసింది... రవి జీవితపు ముగింపుకి ప్రారంభంగా.

* * *

గడియారం నాలుగు గంటలు కొట్టింది. ప్రిన్సిపాల్ తలఎత్తి చూసేసరికి నలుగురైదుగురు టీచర్లు కంగారుగా...



## పైకి కిందకి


జ్యోతిష్కుడి దగ్గర కెళ్ళాడు బాబు.

"బాబూ ! నీ జాతకం ప్రకారం నీ జీవితం నిలకడగా వుండదు పూరికే పైకి కిందకి ఆడుతూంటావు" అన్నాడు జ్యోతిష్కుడు.

"నిజమేనండీ! నేను లిఫ్ట్ బాయ్‌ని" చెప్పాడు బాబు.

-కె. ప్రసాద్ (గుంటూరు)

ఏం చెబుతుంది —నెయిల్





## ఇంతకుముందు

తిరపతిరావుకి మాలిష్ చేస్తున్నాడు వెంకన్న.

"ఇంతకుముందు ఎక్కడ పనిచేసే వాడివిరా?" అడిగాడు తిరపతిరావు

"మా వూళ్ళో గేదెల్ని కడిగే వాడ్నండి" అన్నాడు వెంకన్న

-ఎ. నాగమల్లేశ్వరరావు (మచిలీపట్నం)

---

"ఒక్కసారి యిటు రండి..." అంటూ వాణికిపోసాగారు

"ఏమైంది?" అంటూ వారివెంట నడిచాడాయన.

ఆ మూలగదిలో... అనంతరామయ్యగారు. ఆయనచుట్టూ మనుషులు జేబులోంచి కనపడుతున్న ఉత్తరంతీసి ఎవరో టీచరు బయటికి చదవసాగారు ధైర్యం చిక్కబట్టుకుని

"చిరంజీవి రవీ!

నీ బాధ... ఆ వేదన... ఆరాటం... అశాంతి... అన్నీ నాకు తెలుసు కళ్ళతో చూశాను. మనసుతో స్పందించాను. ఉద్యోగం రాలేదని ఎంత బాధపడుతున్నావు! తెలివయిన వాడివి... సమర్థుడివి... ఐనా నీకుద్యోగం రాలేదంటే ఆ నేరం నీదికాదు. వక్రించిన వ్యవస్థదే అగ్రకులంలో పుట్టడం నీతప్పుకాదు కాల్ లెటర్ కి వెయ్యిరూపాయలివ్వలేకపోవడం నీఅపరాధంకాదు లంచాలూ సిఫార్సులూ అందించలేకపోవడం నీ దోషంకాదు. న్యాయంగా ఆ నేరాలన్నీ నావే. కాని నేను చేసిన తప్పుకి నువ్వు శిక్ష అనుభవిస్తున్నావు! అందుకే యిన్నేళ్ళ నుంచీ నీకు ముఖం చూపలేక...నిన్ను తప్పుకుని తిరుగుతూవచ్చాను.

అసమర్థుడికయినా ఆశలకి లోటుండదు. నీకుద్యోగంవొచ్చి పెళ్ళిచేసుకుని కలకలలాడుతూ నవ్వుతూ ఉంటే కళ్ళారా చూడాలని కలలు కన్నాను. ఎదురు చూశాను. నేనలసిపోయింది నిజంగా యీ నిరీక్షణలో నేతప్ప మరెందుకూకాదు సుమా చిన్నా! ఎందుకో యీ ఉదయం నా మనసు విరిగిపోయింది. కలలన్నీ కల్లలేనేమో అనే తీవ్రమయిన నిరాశ నన్ను లొంగదీసుకుంది ఆ క్షణంలోనే నేనొక గట్టినిశ్చయానికివొచ్చాను కన్నా! అందుకే... అప్పుడే... నాజీవితంలో చివరి కోరిక తీర్చేసుకోవాలని నిన్నొక్కసారి నిండుగా నవ్వమన్నాను నాన్నా.

మనసున్న మనిషి తానెంతో బాధను భరించగలడు కాని ఎదుటివారిలో ఏ కొంచెం బాధని చూడలేడు బాధ భరించడం కంటే చూడవలసి రావడమే మనిషికి నిజమయిన శాపం కదూ కన్నా? బుజ్జీ... నా తప్పులకీ అసమర్థతకీ నువ్వూ నీలేత జీవితమూ బలికాకూడదు నువ్వు అలాగ జీవితంలో ఏమీలేనట్లు నిరాశగా నిర్లిప్తంగా మిగలకూడదు. నానేరానికి నేనే నిష్కృతి వెదకాలి

మా ప్రిన్సిపాల్ గారు చాలా మంచివారు. సహృదయులు జాలిగుండె నావయసుమీద వారికెంత గౌరవమో నామీద వారికెంత గౌరవమో నామీద వారికంత దయ వారికి చెప్పాను మన బాధలు విని "కాళీరాగానే తప్పకుండా వేస్తా" నని వాగ్దానం చేశారు వారిమాటంటె మాటే. తిరుగుండదు ఆలస్యం అమృతం విషం. ఆ కాళీ నీకోసం నేనే ఎందుకు చెయ్యకూడదు? ఔను ఇదే న్యాయం ఇదే ధర్మం. ఇదే సబబు చిట్టీ!

జీవనసంధ్యలో నిలచిన కాటికి కాళ్ళు చాచుకున్న.. నావృద్ధ జీవితం కంటె భవిష్యత్తంతా ముందే ఉన్న నీయౌవన జీవితమే అత్యంత విలువైనది. నేను సజీవంగా ఉండి నిన్ను నాకాళీలో వేయించగలిగే అవకాశాలులేవు కనీసం యిలాగయినా నీకోసం నేను నా చోటివ్వగలుగుతున్నందుకు మహదానందంగా ఉంది నాకు

నాన్నా! నీబాధచూడలేకా... నీముఖంలో కళా పెదవులమీద చిరునవ్వూ చూడాలనే నేనీ నిర్ణయానికివొచ్చాను. ఆలస్యం చేయకుండా రేపే యీ ఉద్యోగంలో చేరు. నాకోసం విచారించవొద్దని మీ అమ్మకి కూడా చెప్పు పండుటాకుని యీ నిముషంలో కాకపోతే మరు నిమిషంలో అయినా రాలిపోవలసినవాడినే. నా గురించి విచారందేనికి? నేనేకాదు... నా ఆత్మ కూడా ఎదుటివారి చిరునవ్వునే తప్ప కన్నీటినీ బాధనీ చూడలేదు

బాబూ! నవ్వు దేవుడు మనిషికిచ్చిన మహావరం. పుడుతూ నవ్వలేని మనిషి చనిపోతూ అయినా నవ్వులమధ్య పోవాలని నా కోరిక.

మరి– నేను వెళ్తున్నాను నాన్నా... శలవ్.

ప్రేమతో,

అనంతరామయ్య

ఉత్తరం ముగిసింది

అక్కడ అంతులేని నిశ్శబ్దం ఆవరించింది *


మొగుడే కావాలా?

మొగుడే కావాలా?

మొగుడే కావాలా?

మొగుడే కావాలా?

"తన భార్య పతివ్రతలా వుండాలని కోరుకునే ఫూలిష్ మొగుడు పరాయివాడి పెళ్ళాని చూసి వ్యామోహంతో పడిపోవడం అంత నీచం, ఐ హేట్ మొగుళ్ళు!—భారతి."

మొగుడే కావాలా?

ఆంధ్రా హెరాల్డ్ రాబిన్స్ డాషింగ్ సీరియల్

అతి త్వరలో